Regd. No. H Ni 18.

50th Year of Publication   స్వర్ణోత్సవ సంవత్సరం

ప్రతి 50 పైసలు

శుక్రవారం 28-9-1979

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టేట్
కాపీయింగ్ సెంటర్
స్టోనుహౌసుపేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టేట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, లైసెన్సులు
మొదలగునవి కాపీలతీసి ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50   సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి   సంచిక 38

అన్నిరకముల ఇనుపసామానులు,
కమ్ములు, బందిపట్టాలు, ఏంగిల్సు
మరియు బీలలు, పైపులు, హోంకు
పంపులు, పారలు, పలుగులు వగైరాలు విక్రయించబడును.

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
- నెల్లూరు-3 ఫోన్ : 2017

## వెంగళరావు పిచ్చిభ్రమ!

నెల్లూరుజిల్లాలో కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం, స్వాగతం లభించిందట. పార్టీ కార్యకర్తలలో నూతనోత్సాహం వెల్లువిరుస్తుందట. మాజీ ముఖ్యమంత్రి, అవసాన కాలంలోవున్న కాంగ్రెస్ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు హైదరాబాదులో వెలిబుచ్చినట్లు పత్రికల వార్త ఇది.



నెల్లూరు సభలో ప్రసంగిస్తున్న వెంగళరావు.
వెనుకవైపు జి. కాం. అధ్యక్షుడు ఎల్. వి. కృష్ణారెడ్డి.

ఆయన సంతృప్తిని సంతోషాన్ని భంగపరచడం ఈ రాజకీయ పరిశీలకుని ఉద్దేశ్యంకాదుకాని, తన సభలకు వచ్చిన వారందరినీ ఆయన కాంగ్రెస్ కార్యకర్తలుగా భావించడంలో ఆయన పొరపాటు పడుతున్నారని చెప్పక తప్పడంలేదు. నెల్లూరుజిల్లాలో మొన్నటివరకు ప్రజలకు కనపడుతున్న కాంగ్రెస్ కార్యకర్త ఒక్కడే. ఆయనే అధ్యక్షుడు, ఆయనే కార్యదర్శి, సర్వస్వం ఆయనే. అసలు ఆయన్ను కేవలం కాంగ్రెస్ కార్యకర్త అనడానికిలేదు, కాంగ్రెస్‌లో వున్నా, పార్టీ కట్టుబాట్లకు అతీతంగా వ్యవహరించే అంతటివాడాయన. మొన్న బెంగుళూరు సమావేశ సందర్భంలో ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా నామినేట్ చేయబడినప్పటి నుండి జిల్లాలో ఇంకొకరు అనివార్య పరి

—కర 7వ పేజీలో

## ఈవారంలోనే మంత్రివర్గం కూడికలు తీసివేతలు?

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి విజయదశమి శుభ ముహూర్తాన్నిఖరారా పెట్టారు; 28తేది కొత్తమంత్రుల జాబితాతోనే ముఖ్యమంత్రి ఢిల్లీనుండి దిగుతున్నారని అంటున్నారు.

విస్తరణ పూరవడం ఖాయం; కాని ఎవ్వరు అన్న అంశంలోనే కాలయాపన జరిగిపోతున్నది ఈసారికూడా వాయిదా పడుతుందో జరిగితీరుతుందో ఎవరికితెలుసు? ముఖ్యమంత్రికివస్తున్న సలహాల్లో వెంటనే చేయమని కొందరు, ఎన్నికల వరకు పూతుకుండమని కొందరు. రెండూ వున్నాయి. తుదినిర్ణయం ఆయనది, ఇందిరా గాంధీది. ఆ నిర్ణయం జరిగిందేమో. మళ్లీ పూహాగానాలు వ్యాపించాయి.



కొణిజేటి రోశయ్య

విస్తరణనేది ఒక్కసారి జరగదు.

—కరవ 7 వ పేజీలో

విజయదశమి సందర్భమున

మా ఖాతాదారులకు శుభాకాంక్షలు

సినీ హాస్యనటుడు
కె. వి. చలంకు మా ధన్యవాదాలు—

ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు కె. వి. చలం
షూటింగుకోసం నెల్లూరువచ్చి
మా భవన్ దర్శించి ప్రశంసించాడు.

దానవీర శూరకర్ణలో
యన్. టి. ఆర్. మయసభలాగుంది.

మాయాబజారులో
ఘటోత్కచుని పీనులవిందుచేసిన
వింతవింత వంటకాలు.
పిండివంటకాలు- పలురకాలు.

మీ భవన్ నెల్లూరుకే గర్వకారణమన్నారు.
ఆయన అభిమానానికి మా ధన్యవాదాలు

మురళీకృష్ణ భవన్

స్వీట్సు, సావరీస్, కూల్‌డ్రింక్స్

మద్రాసు బస్టాండు - నెల్లూరు

ఫోన్: 1066. రెసిడెన్సు: 1713

విజయదశమి శుభాకాంక్షలతో

శ్రీ వెంకటరమణ స్టీల్ హౌస్

చిన్నబజారు - నెల్లూరు

1-10-79 తేది సోమవారం ఉదయం 9-00-10-00 గంటలమధ్య

శ్రీ వెంకటరమణ స్టీల్‌హౌస్ (బ్రాంచి)

19/477 చిన్నబజారు, నెల్లూరులో

ప్రారంభించుచున్నాము

సదా మీ ఆశీస్సులను అర్థిస్తున్నాము.

మెస్సర్స్ శ్రీ వెంకటరమణ జ్యూయలర్సు
చిన్నబజారు, నెల్లూరు

మెస్సర్స్ సుధా శిల్క్సుప్యాలెస్
చిన్నబజారు, నెల్లూరు

మెస్సర్స్ పినాకిని సూపర్ మార్కెట్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

# విగ్రహాలు స్వచ్ఛమైనవే- మాలిన్యం మనస్సులలోనే!

ఆ లీవి, ఆ దర్పం, ఆ సూటు, బూటు, హేటుచూచి, ఒక రైల్వే ప్లాట్ ఫారం మీద కొందరు, ఎవరబ్బా, ఈయన!- అని అనుకుంటూ వుండగానే, 'ఏమిరో, విన్నావా సంగతి!' అని ఒక కంఠధ్వని ఆ మూర్తి ఎదురై ప్రశ్నించింది. ప్రశ్నకు ప్రశ్న జవాబుగా వచ్చింది! 'ఏ సంగతిరా'! మళ్ళీ మొదటి కంఠం పలికింది. 'ఏ సంగతీ! నాగపూర్ కాంగ్రెసు, సత్యాగ్రహ చర్చలు వగైరా, తెలియదా!' ఈ ప్రశ్నకు ప్రశ్న ఎదురై రాలేదు. సమాధానమే వచ్చింది! 'తెలియకేం! తెలుసు, తప్పక పార్టీ కర్తవ్యం పాలింతాం.'

చివరకు అంతపనీ జరిగింది. ఆమూర్తి మరింత మూర్తిమంతమై, మొలనుంచి మోకాలివరకు ధరించిన ముతక ఖద్దరుతో, సర్వసంగపరిత్యాగాన్ని ప్రకటిస్తూ మహర్షి బిరుదు సాంబమూర్తిగా రూపొందినది.

గతవారం కాకినాడలో ఆ మహనీయుని స్మారకచిహ్నం స్థాపించినారు.

మున్ముందు అన్యాయాన్ని, అవినీతినీ, అక్రమ ప్రవర్తననూ ఎదిరించి పోరాడే వారికి ఆ విధి వలన సాయం వస్తుందా లేక ఒక విగ్రహాన్ని ప్రతిష్ఠాపనచేసి వెళ్ళిపోతారా?

• • •

విగ్రహమంటే ఒక తాజావార్త గమనంలోకి వస్తున్నది. గాంధీ విగ్రహాన్ని కడిగి మైల తీసివేయడానికి, హరిద్వారంలో గంగా జలాన్ని తీసుకుని 12 రోజులు నడిచి రాజఘాట్ వద్దకు 112 మంది వలం టీర్లు వస్తున్నారు. ఈ దళానికి నాయకుడు రాజనారాయణ! గాంధి పేరిట నడుస్తామని చెప్పి, విపరీతమైన దోషానికి ప్రాయశ్చిత్తంగా ఈపని జరుగుతున్నదట. నేరము, దోషము అందరికీ ఎరుకే.

కాని, మైల వుందేదెక్కడ? ఆ విగ్రహంమీదనా? అది స్వచ్ఛంగానేవున్నది.

మాలిన్యం దోషం, నేరస్తుల మానసాలలో వున్నది.

కర్తవ్యం?

సమాధానం తెలియకనే అవస్థపడిపోతున్నాం. నారాయణ, నారాయణ!

• • •

వింతంటూ, వినోదాలంటూ అంతే లేకున్నదే! ఉదా: తన రాజధానిలో అలీన కూటమిని జరిపించి, ఆ ఉద్యమాన్ని సోవియట్ యూనియనుకు సమీపంగా తీసుకపోవాలని ధ్వనించిన క్యూబా నాయకుల ప్రసంగాలను, ఆ దోరణిని ఎదుర్కొన్న యుగోస్లావియా నాయకుని - తదితర రాజ్యాల నాయకుల ప్రసంగాలను విన్నాం. అంతేట క్యూబా ధోరణి సవరింపు కొగల సూచనలు కన్పిస్తున్నవని విన్నాం. పరిణామాన్ని శ్రద్ధతో పరికింతాం.

ఇంతలోనే ఒక వింత. అలీనకూటమిని లోపలినుంచి భగ్నం చేయడానికి రష్యా ఆడే నాటకం ఇది_అందరూ గమనించండి- అని చైనా బిగ్గరగా కేకలు వేసింది. అలీన కూటమి వహిన వెల్వడిన రాజకీయపత్రం అద్భుతంగా వున్నదనీ, అగ్రరాజ్యాల అధిక్యాన్ని కాదంటూ- ఆ రాజ్యాల రాజకీయ తంత్రాలను ఎదిరిస్తూ- వలస, సామ్రాజ్య, సూత్నవలస, జాత్యహంకార, ఆక్రమణ పూర్వక, అక్రమ ప్రవేశపూర్వక, అక్రమ జోక్యానుకూల, ఆధిపత్య సంబంధమైన పద్ధతులను అది ఖండిస్తున్నదని, అందు

_కొరవ 8 వ పేజీలో

## చుండి జగన్నాథం

## మాటకచేరి

'గోపి'

### నాటకంగా ఉన్నవ 'మాలపల్లి'- ఆంధ్ర రంగస్థలంపై కొత్త ప్రయోగం!

ఉన్నవ లక్ష్మీనారాయణగారి 'మాలపల్లి' నవలను నాటకీకరించి, ఆంధ్రనాటక రంగస్థలంమీద ఒక సరికొత్త ప్రయోగంగా ప్రదర్శిస్తున్నారు ఎ. ఆర్. కృష్ణ. 'సజీవ నాటకం' అని పేరుపెట్టుకున్న ఈప్రదర్శనకు తెరలుగిరలు ఉండవు; లైట్లు ఆరడం వెలగడం ఉండదు; నాటకాన్ని రంగాలుగానో దృశ్యాలుగానో విభజించడమూ ఉండదు. అసలు రంగస్థలమే ఉండదు. ఏదైనా కాస్త పెద్ద ఇంటిముందు, కొంత విశాలమైన స్థలంచాలు ఈ నాటకప్రదర్శనానికి.

ఆ పెద్దయింటిని నాటకంలో భూస్వామి చౌదరయ్య భవంతిగా ఉపయోగిస్తారు. దాని క్రిందిభాగంలో కొన్నిదృశ్యాలు, మిద్దె మీది వరండాలో మరికొన్ని దృశ్యాలు జరుగుతాయి. ఆదీ ప్రధాన రంగస్థలం, ఆ భవంతి ముదున్న ఖాళీస్థలంలో హరిజనుల గుడిసె, సంగపీఠం, వైశ్యుని అంగడి, జైలు, చక్రకభజుం స్థానం, అడవి వగైరా దృశ్యాలను పరెన్షిప్ సెట్టింగ్స్‌గా వేస్తారు. వాటికిముందు ఏ ది. ఇ వన్నీ ఏర్పాటుచేసుకోవాలంటే, ఏస్కూలో కాలేజియో కావాలి. లేదా ఒక పెద్ద భవనం, ముందు ప్రేక్షకులు కూచోడానికి సరిపోయేంతటి ఖాళీస్థలం ఉండాలి.

ఇట్లా రంగస్థలాన్ని దాదాపు పదిపన్నెండు భాగాలుగా విడగొట్టి, ఒక్కొక్క సారి ఒక్కొక్క రంగస్థలంమీద నాటకం నడవడంవల్ల తెరలు వెయ్యడం తీయడం, దృశ్యానికి దృశ్యానికిమధ్య విరామం ఉండవు. మొదలుపెట్టినప్పట్నుంచి ముగించేదాకా 'నాటకం నిరాఘాటంగా సాగిపోతుంది. ఐతే ఒక్కొక్క రంగస్థలంలో ఒక్కొకమైక్, లైటింగ్ వగైరా ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి. ఒకవిధంగా దీన్ని 'అరుబయలు రంగస్థలం' అని కూడా చెప్పవచ్చు. ఒకప్పుడు డాక్టర్ వైద్యుల చంద్రశేఖరం చేసిన ప్రయోగం

_కొరవ 10 వ పేజీలో

## ఈవారం విశేషాలు

### నిజాం నగల వేలం

హైదరాబాదు నిజాం కళాపిపాసకు, అపార సంపదకు సజీవ చిహ్నాలైన ఆభరణాల వేలం వినాయకుడి పెళ్లి చందంగా వుంది.

ఈ సేకరణలో 83 ఆభరణాలున్నాయి. వీటిలో 22 నగలను ప్రాచీన కళా సంపదగా పరిగణించి అమ్మకం నిషేధించారు. 24 ఆభరణాలను రెండవ వేలంలో అమ్మాలని ప్రభుత్వం ఆదేశించింది. మిగిలిన 37 నగలను మొదటి వేలంలో అమ్మాలి.

ఈ నగల వేలాన్ని క్రిందటేడాది మార్చిలో ఆం. ప్ర. హైకోర్టు నిలిపివేసింది. సుప్రీంకోర్టు హైకోర్టు స్టేను రద్దుచేసి వేలం జరపడానికి అనుమతించింది. అయితే ప్రభుత్వం మొన్న ఆఖరి నిముషంలో వేలాన్ని మళ్ళీ నిలిపివేసింది.

ఈ నగలను భారతీయ వర్తకులెవరూ కొనలేరట. అరబ్ ఆయిల్ షేకులేఅందుకు సమర్థులు. దుబాయ్ రాజవంశానికి చెందిన ఒక షేక్ ఈనగలమీద పిచ్చి వ్యామోహంలో వున్నారట. ఎన్ని కోట్లు ధర పలికినా వదల వద్దని అతడు చెప్పినట్లు ఆ షేకుని ప్రతినిధి తెలియజేశాడు. మనలో టి వాళ్లకు వాటిని కళ్లతో చూసే అదృష్టం కూడా ఉండదు.

### హర్యానాలో సంక్షోభం

హర్యానాలో రాజకీయాలు గందరగోళంగావున్నాయి. ముఖ్యమంత్రి భజనలాల్, మాజీముఖ్యమంత్రి బన్సీలాల్ మీద నాలుగు కేసులు రద్దుచేసి కాంగ్రెస్ (ఐ) కి లంచం పెట్టారు. జనతా (ఎస్) నాయకుడు

—కొరవ 8వ పేజీలో


## కుటుంబాన్ని పరిమితం చేసుకోండి

తల్లీ, పిల్లల ఆరోగ్యానికీ, కుటుంబంలో సంతోషానికి

మొదటిబిడ్డకోసం అవసరపడవద్దు

రెండవ బిడ్డ అప్పుడేవద్దు

మూడవ బిడ్డ ఎప్పుడూ వద్దు

మీరు కావాలనుకొంటేనే మరోబిడ్డ

జనాభా విపరీతంగా పెరగకుండా సహాయపడండి

ఉచిత సలహా, సేవాసదుపాయాలకు

అతిదగ్గరలోని ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించండి.

davp. 79/230



శ్రీ పాండురంగ అన్నదాన సమాజం

Regd. S. No. 1 of 1943

నెల్లూరు-2

## వేలం ప్రకటన

పై సమాజం తాలూకు స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధిలోనుండు డోర్ నెం 6/79 గల యింటిని అసిస్టెంటు కమీషనర్ ఎండోమెంట్ డిపార్టుమెంట్ నెల్లూరువారి సమక్షమున తే 3—10—1979 ది బుధవారం ఉదయం గం 10.30 లకు వేలం జరుపబడును. కావున వేలంలో పాల్గొనదలచినవారు ఆదినం ఉదయం గం 10.30 లకు పాల్గొనవచ్చును. పూర్తి వివరములకు మేనేజర్ శ్రీ పాండురంగ అన్నదాన సమాజంవారిని అడిగి తెల్పుకోవలెను.

ఇట్లు,

కార్యదర్శి

శ్రీ పాండురంగ అన్నదానసమాజం

# పార్లమెంటు ఎన్నికలలో పోటీకి సిద్ధమౌతున్న తారలు

సినిమా పరిశ్రమకు రాజకీయ రంగానికి ఏమంత దూరంలేదు అక్కడా స్వార్థలాభం కోసం నటిస్తారు, ఇక్కడా స్వీయప్రయోజనం కోసం అభినయిస్తారు. అందువల్లనే అప్పుడప్పుడు వారువీరు, వీరువారు అవుతుంటారు. ఫిరాయింపు జరిగినప్పుడు అది చాలా సహజంగా, స్వభావసిద్ధంగా ఉన్నట్లనిపిస్తుంది. తమిళనాడులో చూస్తున్నాముకదా! సినిమాహీరో ముఖ్యమంత్రి అయ్యాడు. హీరోగా ఎంతచక్కగా అభినయించాడో, ముఖ్యమంత్రిగాకూడా అంత ముచ్చటగానే నటించగలడని ఇటీవలి పరిణామాలవల్ల స్పష్టమైంది. తమిళనాడు రాజకీయరంగంమీద సినిమాప్రభావం చాలా ఉంది. ఎం. జి. ఆర్. కాసీ, కరుణానిధి కాసీ సినిమారంగంలో ప్రఖ్యాతి కొన్న తర్వాతనే రాజకీయాల్లోకి దిగారు. సినిమా గ్లామరే వారికి రాజకీయ రంగంలోకూడా ఉపయోగించింది. అక్కడ ఆకర్షించుకున్న ఖ్యాతిని రాజకీయాలకు పెట్టుబడిగా పెట్టుకున్నారు. తమిళనాడులోని అభిమాన సంఘాలు రాజకీయ పార్టీలకు పట్టుగొమ్మలయ్యాయి.

బహుశా ఆ ఉత్తేజమో ఏమో కానీ, ఇప్పుడు హిందీ సినిమారంగంకూడా రాజకీయాలలో జొరబడాలని ప్రయత్నిస్తూంది. వ్యక్తిగతంగా ఒకరిద్దరు దిగడంకాదు, ఏకంగా పార్టీయేపెట్టి ఎన్నికల్లో పోటీచేయడానికి సమాయత్తమవుతున్నారు. నిర్మాత జి. పి. సిప్పీ కన్వీనరుగా నేషనల్‌పార్టీ నెలకొల్పారు. దానితరఫున కొందరు నటులు వచ్చేరాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేయబోతున్నారట. ఆ విధంగా ప్రచారంలోవున్న పేర్లు దేవానంద్, శతృఘ్నసిన్హా, మనోజ్‌కుమార్, వి. శాంతారామ్, వీరుగాక మరెవరైనా తారలు పోటీచేస్తారా అన్నది వేచిచూడాలి.

బి. ఎస్. జోహార్ సరేసరి. బస్తీమే సవాల్ అంటున్నారు: రాజ్‌నారాయణ్ ఎక్కడ నిలబడ్తే అక్కడ పోటీచేస్తానని ప్రగల్భాలు పలుక్కుతున్నాడు. ఈ పోటీ ఫలితాలెట్లావున్నా అవి ఇద్దరు విదూషకుల మధ్య జరిగే పోటీగా ఆసక్తికరంగా ఉంటుందని అనుకొంటున్నారు.

ఇకపోతే, తెలుగు పరిశ్రమకు సంబంధించినవారు ఎవరైనా ఈసారి లోక్‌సభకు పోటీచేసే ఆలోచనవుందా అన్నదికూడా అక్కడక్కడా వినవస్తున్నప్రశ్న. లోగడ జగ్గయ్య తెనాలి నియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీచేసి మంచి మెజారిటీతో గెలుపొందాడు. ఐతే మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి చిత్తుగా ఓడిపోయాడు. ఆ అనుభవం దృష్ట్యా ఈసారి మళ్ళీ ఆయన ఎన్నికల రణరంగంలోకి దిగడానికి సాహసించకపోవచ్చు

ఇందిరాకాంగ్రెస్ టికెట్ దొరికితే పోటీ చేయాలని ఉబలాటపడేవారు కొందరున్నారు. కానీ వారికి టిక్కెట్ లభిస్తుందనే నమ్మకం కల్గడంలేదు. పోతే ఈసారి ఒక ప్రముఖనటిని ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థినిగా నిర్ణయించే అవకాశాలు లేకపోలేదని కొందరంటున్నారు. ఐనా దీన్ని గూర్చి ఇప్పుడే ఇదమిత్థమని చెప్పడానికి వీల్లేదు.

మొత్తానికి ఈసారి లోక్‌సభలో సినిమా వాణి బలహీనంగానైనాసరే, వినిపింపచేయడానికి బొంబాయి పరిశ్రమ ఒకవైపు ప్రయత్నం చేస్తూవుంటే, మరొకవైపు తెలుగుపరిశ్రమకూడా పార్లమెంటు శెగ్రాకాలనే తాపత్రయం చూపుతూంది. ఏమవుతుందో వెండితెరమీద వేచి చూడాల్సిందే.

## సినిమా

## ఇదోచరిత్ర

తెలుగు, తమిళ చిత్రసీమలను చెరో సందిట ఇముడ్చుకొని సంచలన చిత్రాలను నిర్మిస్తున్న సవ్యసాచి బాలచందర్ ఇప్పుడు 'ఇదోచరిత్ర' సిద్ధంచేశారు. కూటికోసం శరీరాలను బజార్నపెట్టి వ్యాపారం సాగిస్తున్న వ్యభిచారిణులు, సంఘానికి చీడపురుగులనదగిన రౌడీలు, హంతకులు ఈ చిత్రంలో పాత్రలు వారి జీవిత చిత్రణే కథ. రజనీకాంత్, కమలహాసన్, సరిత వగైరాలు పాత్రధారులు.

## పెండ్యాలకు సన్మానం

సినీ సంగీత దర్శక ముఖ్యులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావును 21 తేదీ నెల్లూరులో సన్మానించారు. 'అక్కినేని ఇంటర్నేషనల్ కల్చరల్ అసోసియేషన్' అట-వారు. సిఫ్కా మిత్రులు కలిసి, సంయుక్తంగా ఈ సన్మానం జరిపారు. కిటకిటలాడే జనం- టౌనుహాలు పట్టలేదు.

సభను శ్రీ వై. రామచంద్రనాయుడు అధ్యక్షించారు. ఆరోజు అక్కినేని పుట్టిన రోజు- 'సినీకవి' శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు అక్కినేని ప్రశంస చేశారు, చంద్రమోహన్, రాజ్యలక్ష్మి, వగైరాలు వచ్చారు. సభలో సభగా అక్కినేనిని అనుకరించడంలో అఖండుడు శ్రీ చక్రవర్తి (రాజమండ్రి), భరతనాట్య కోవిదుడు శ్రీ వై. రామకృష్ణ (విజయవాడ), శ్రీ చక్కా చన్నకేశవులనుకూడా సన్మానించారు.

పొద్దున పాటల పోటీలు జరిగాయి. ప్రథమ బహుమతులు డాక్టర్ శ్రీపాద రాఘవ (కర్నూలు), శ్రీమతి కస్తూరి దేవకి నరసింహరావు గెల్చుకొన్నారు. పై రెండింటినీ కర్నూలువాళ్ళు కొట్టుక పోతుంటే, మనవాళ్ళు ఏంచేస్తున్నట్లు!

'సిఫ్కా' మిత్రులు సుబ్బారావు, ఎం. డి. బాజీ, డేగా రాధాకృష్ణ ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వైద్యుల

–కొరవ 11వ పేజీలో



ఒకనాటి పత్రికా రచయిత వాసిరాజు ప్రకాశం నిర్మాతగా స్థిరపడుతున్నారు ఆయన నిర్మిస్తున్న 'బొమ్మలకొలువు' బాగా తయారవుతుందంటున్నారు. అందులో చంద్రమోహన్, కవిత సరసం


విజయదశమి శుభాకాంక్షలతో




భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్
ఆస్‌బెస్టాస్ సిమెంట్
డోరియా రేకులు
- మన్నికైనవి
- వాతావరణ బంతులకు లెక్కచేయనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌకైనవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్
అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం. నెల్లూరు
★ M/s బంగుబూరి గురవయ్య అండ్ కో: కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో., గూడ్సు షెడ్డు ఎదురుగా. గూడూరు- నెల్లూరుజిల్లా.
★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 2
★ M/s లక్ష్మీ ట్రేడింగ్ కో: సంతపేట. నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో: రైల్వే గేటుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా
★ M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు

